

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
8 పేజీలు | గురువారం | నవంబర్ 09,2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో జోష్

- కాంగ్రెస్ అసమ్మతి నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక
- టీఆర్ఎస్ కు పెరుగుతున్న ప్రజా ఆదరణ
- తమ సత్తా చాటుతామంటున్న మాజీ కాంగ్రెస్ నాయకులు

అధికార టీఆర్ఎస్ పార్టీ లో అనేకమంది కాంగ్రెస్ నాయకులు చేరుతున్నారు. కాంగ్రెస్ లో టికెట్ ఆశించి బంగపడ్డ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు సైతం అధికార పక్షం వైపు వలస బాటపడుతున్నారు. ముఖ్యంగా 30 సంవత్సరాలు రాజకీయ జీవితం గడిపిన నాయకులు మంత్రులు సైతం కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారు. మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ కుమార్ గౌడ తదితరులు అధికార పార్టీలో చేరి కాంగ్రెస్ ను ఓడించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. తమకు అవకాశం లేకుండా చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ గెలువనివ్వమని శపథం చేస్తున్నారు.

నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



వివరాలు మధ్య పేజీలో..

జోరందుకున్న నామినేషన్ల పర్వం



కల్వకుర్తిలో..

అచ్చంపేట : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం అచ్చంపేటలో జోరుగా నడుస్తున్నాయి బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుండి గువ్వల బాలరాజు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ ను అచ్చంపేట ఎన్నికల అధికారి గోపిరామ్ అందజేశారు. ఇప్పటికే బహుజన సమాజ్ పార్టీ నుండి నాగార్జున నామినేషన్ దాఖలు చేశారు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

తెలకపల్లి : మండల పరిధిలోని దాసుపల్లి గ్రామానికి చెందిన చీమర్ల రాజేశ్వర్ రెడ్డి బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు తెలిపారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేసినట్లు తెలిపారు రాజేశ్వర్ రెడ్డి హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాసుపల్లి గ్రామస్తులు శంకర్, అర్జున్ రెడ్డి, వీరారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : వనపర్తి నియోజకవర్గం లో 6వ రోజు మూడు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు తెలిపారు. మంగంపల్లి గ్రామం పెద్దమందడి మండలం వనపర్తి జిల్లా కు చెందిన తూడి మెఘారెడ్డి తండ్రి సాయిరెడ్డి తుడి 51 సంవత్సరాలు వయస్సున్న అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ తరపుననామినేషన్ వేసారని తెలిపారు. గొండి వెంకటరమణ అభ్యర్థి ఇండిపెండెంట్ గా, చేన్నారం గ్రామం, రేవల్లి మండలం వనపర్తి జిల్లాకు చెందిన బంకల ఎల్లయ్య తండ్రి చిన్న బాలయ్య, 40 సంవత్సరాల వయస్సు న్న అభ్యర్థి ధర్మ సమాజ్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశా రని పేర్కొన్నారు. నామినేషన్ ప్రారంభమైన రెండవ రోజు ఒక నామినేషన్ రాగా అయిదవ రోజు అయిన మంగళ వారం ఒక నామినేషన్, ఆరో వ రోజు అయిన బుదవారం మూడు నామినేషన్లు వనపర్తి నియోజకవర్గం నుండి దాఖలు అయినట్లు ఆయన తెలిపారు.

మహబూబ్ నగర్ : తెలంగాణ శాసనసభ ఎన్నికల కు నామినేషన్ల గడవు ఇంకా రెండు రోజులు ఉండడంతో పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. బుధవారం మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బిజెపి అభ్యర్థిగా నితిన్ కుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా మెట్టు గడి శ్రీనివాస్ నామినేషన్లు దాఖలు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళ అధ్యక్షురాలు బెక్కరి అనిత, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.


వనపర్తిలో..



అచ్చంపేటలో..

'వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలి '

నవతెలంగాణ- కందనూలు

వానాకాలం వరి ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కే. సీతారామ రెడ్డి ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ ఐడిఒసి ప్రజావాణి హాల్లో వానాకాలం ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార సంఘం, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐ.కే.పి., పి.ఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు ఇంఛార్జి లు, రైస్ మిల్ అసోసియేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో ధాన్యం కోనుగోలు పై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. జిల్లాలో త్వరలో వరి కోతలు ప్రారంభం అవుతాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈసారి ఎ గ్రేడ్ రకం వరి క్వింటాలుకు రూ. 2203/- లు సాధారణ రకం ధాన్యానికి రూ. 2183/- ఇవ్వడం జరిగిందన్నారు. వానాకాలం సాగు ద్వారా జిల్లాలో 1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనాలు వేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో 216 కొనుగోలు



కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అయితే ఇవి అవసరాన్ని బట్టి ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఐ.కే.పి. ద్వారా 12 సహకార సంఘం ద్వారా 204 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగ్ రావు, వ్యవసాయ శాఖ ఇంఛార్జి అధికారి చంద్రశేఖర్, సివిల్ సప్లై అధికారి స్వామి కిరణ్, డిసిఓ. పత్యా నాయక్, డి.యం. సివిల్ సప్లై బాలరాజు, రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారులు, ఐకేపి కేంద్రాల ఇంఛార్జిలు, ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు, కోఆపరేటివ్ శాఖ కొనుగోలు కేంద్రాల ఇంఛార్జి లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదినం



రాజాపూర్ : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ మండల నాయకులు ఏర్పా టు చేసిన వేదికపై పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమా నులు మహిళలు భారీ ఎత్తున తరలివచ్చారు. రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి గూడ ఎంపీటీసీ సునీత శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ నాయక్ , సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

• రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి వీ.శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ- హన్వాడ

గడచిన పదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి బీఆర్ఎస్ అభ్యర్థి వీ శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం టంకర గుడి మల్కాపూర్ రామ్ నాయక్ తండా గ్రా మాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచా రానికి వచ్చిన మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం 50 ఏళ్ల పాలించిన ఎలాంటి అభివృద్ధి చేశారు ప్రజలకు తెలుసని అన్నారు టిఆర్ఎస్కు ఓటు ఎందుకు వేయాలను వివరించి చెప్పారు 200 ఉన్న పెన్షన్ రెండు వేలకు పెంచిన ఘనత బీఆర్ఎస్‌దేనని అన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద రూ.5000 నుంచి 16 వేలకు పెంచిందన్నారు. కళ్యాణ లక్ష్మి ,షాదీముబారక్ వంటి పథకాలను తీసుకొచ్చి పేదల బతుకుల్లో వెలుగులు నింపారన్నారు. పెళ్లిళ్లకు తక్షణ సహాయం అందించా మనీ అన్నారు. రైతు చనిపోతే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించి ఎంతోమందికి ఆసరా నిలిచామని అన్నారు. విక లాం గులు, ఆసరా పింఛన్లు పెంచి పేదలకు అం డగా నిలిచారన్నారు. అభివృద్ధి చేసిన తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఎన్నికల కోసం కాంగ్రెస్, బీజేపీలు కల్లబొల్లి మాటలు చెప్పి నవంబర్ 30 తర్వాత ప్రజలకు ఎవరూ కనిపించరన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మిమ్మల్ని గుండెల పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పీ



చంద్రశేఖర్ , ఎం పీపీ బాలరాజ్, జెడ్పీటీసీ విజయనిర్మల ,రమణారెడ్డి, నాయకులు కొండ లక్ష్మయ్య, సింగిల్ విండో చైర్మన్ కావాలి వెంకటయ్య , వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ , హరిచంద్ర నాయక్ , మాజీ జెడ్పీటీసీ నరేందర్ , మండల అధ్యక్షుడు కర్ణాకర్‌గౌడ్ ,సర్పంచులు బాలా గౌడ్ , అచ్చన్న, మంగ నాయక్, జంబులయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

• అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి మహేశ్ రెడ్డి



గండీడ్ : ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నమ్మి, కాంగ్రెస్ కు ఓటు వేయొద్దని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ ఎన్నికల్లోబీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ప్రచారంలో భాగంగా బుధవారం పరిగి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి మహేశ్ రెడ్డికి మద్దతుగా మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాసులు, మండలఅధ్యక్షుడు పెంట్యా నాయక్,రెడ్డిపల్లిలో గ్రామ అధ్యక్షుడు బోడి వెంకటయ్య,జక్లపల్లి లో సర్పంచ్ కాంతమణి, పెద్దవార్వాల్ లో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, మండల రైతు బంధు కోఆర్డినేటర్ రాజిరెడ్డి,గ్రామ అధ్యక్షుడు ధ్యానముని కృష్ణయ్య,సాలార్ నగర్ లో అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,బంటు నరసప్ప,జోగు రాములు,జంగం రెడ్డిపల్లి లో గ్రామ సర్పంచ్ హన్మంతు,పట్లోళ్ల రమేష్ రెడ్డి,గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండోసారి అధిక మెజారిటీతో పరిగి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి : జెడ్పీటీసీ



మహమ్మదాబాద్ : గడిచిన 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ఆదరించాలని ఉమ్మడి గండీడ్ మండల జెడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భా గంగా బుధవారం మండలంలోని వెంకట్ రెడ్డి పల్లి, మహ్మదాబాద్,పెద్ద తాండ,మొకర్లబాద్ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గడపగడపకు తిరిగి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారాయని, తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు. పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొప్పుల మహేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిక్షపతి, రాజేశ్వర్,మక్బూల్,సత్యనారాయణ పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో భీంపల్లి శ్రీకాంత్

మహబూబ్ నగర్ : ఏ.వీ. ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ పీజీ కళాశాల తెలుగు శాఖ, యాద శంకర మెమోరియల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సులో పాలమూరు జిల్లాకు చెందిన కవి, పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. బుధవారం హైదరాబాద్ లోని ఏ.వీ పిజి కళాశాలలో " చాటువులు - చమత్కారాలు - సమాలోచన " అంశంపై జరిగిన జాతీయ సదస్సులో డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ "ఆధునిక సాహిత్యంలో చాటువులు" అనే అంశంపై పత్రసమర్పణ చేశారు. అనంతరం భీంపల్లి శ్రీకాంత్ ను సదస్సు సంచాలకులు డాక్టర్ ఎలుగందుల సత్యనారాయణ, యాద శంకర మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్.బాబు లు మెమెంటో, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ తెలుగు శాఖాధిపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ ఎస్. రఘు, తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ సి.హెచ్. లక్ష్మణ చక్రవర్తి, డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ చింతల రాకేష్ భవాని, డాక్టర్ సి.యాదగిరి, కూర చిదంబరం తదితరులు పాల్గొన్నారు.

నేడు లక్ష్మారెడ్డి జడ్చర్లలో నామినేషన్



బాలానగర్ : ఈ నెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం టిఆర్ఎస్ పార్టీ తరపు నుంచి సీ. లక్ష్మారెడ్డి గురువారం జడ్చర్లలో తన నామినేషన్ దా ఖలు శుభ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అభిమా నులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా జెడ్పీటీసీ జర్పుల కళ్యాణి కోరారు.

ప్రజల సంక్షేమ కోసం కృషి చేస్తా : యెన్నం



మహబూబ్ నగర్ : ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధ వారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని తిమ్మసాని పల్లి, కోయా నగర్ వార్డు లలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొని ప్రసంగించారు. పెద్ద ఎత్తున మహిళలు యువత యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు మంగళహారతులతో వచ్చి తిలకం దిద్ది ఊరేగింపుగా వేదిక వరకు బాజా భజంత్రీలతో బాణాసంచా కాల్చారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మహిళలకు, యువతకు ధన్యవాదాలు తెలిపారు. కోరి తెచ్చుకున్న తెలంగాణ నేడు కష్టాలను, బాధలను ఇచ్చిందన్నారు. గూడు ఇస్తారని ఆశ పడ్డ అమ్మల, అక్కల ఆశలు అడియాసలైనాయని ఆరోపించారు. ఉద్యమ సమయంలో నమోదైన కేసులు కొట్టి వేయకుండా, అలాగే పెట్టి యువతను ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు రాకుండా చేసి, ఆయా కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నారన్నారు. సోనియా గాంధీ ప్రజల కష్టాలు, ప్రజల అవసరాలు తెలిసిన నాయకురాలని, ప్రధానంగా తెలంగాణ యువత భవిష్యత్తు కోసం, ప్రజల కోసం మనకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి ఆరు గ్యారెంటీ పథకాలను పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆ పథకాలు అమలు చేస్తామని, ప్రతి ఇంటికి అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళ అధ్యక్షురాలు శ్రీమతి బెక్కరి అనిత, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సాయిబాబా, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ లింగం నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అశ్వక్ , రాఘవ , అశోక్ , కిషన్, కృష్ణకుమార్%క్ష్మీ% మైనారిటీ యూత్ అధ్యక్షుడు అవేజ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

కల్లపల్లిలో ఇంటింటి ప్రచారం

రాజాపూర్: మండల్ కల్లేపల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న మండల నాయకులు జెడ్పీటీసీ మోహన్ నాయక్ ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహి ళలతో కలిసి జెడ్పీటీసీ మోహన్ ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ మహిళలకు సంబురాల అంటించారు. జై లక్ష్మన్న జై కేసీఆర్ జై తెలంగాణ అనే నినాదాలు చేశారు. బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో బీఆర్ఎస్ ఖాళీ

బాలానగర్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు వెంకట్ రెడ్డి , మాజీ సర్పంచ్ సొంలా నాయక్, మాజీ ఉప సర్పంచ్ కృష్ణయ్య సుడిగాలి పర్యటనలో భాగంగా బాలానగర్ మండలంలోని పెద్దరేవెల్లి గ్రామంలో బుధవారం భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన 100 మంది బీఆర్ ఎస్ నాయకులు అభివృద్ధి చేయకుండా కేవలం మాటలు చెప్పే పార్టీలో ఉండలేమని, అందుకే కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. బాలానగర్ మండలంలోని తిమ్మరెడ్డి పల్లి,దేవునిగుట్ట తంట,పెద్దరేవల్లిలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరారు. మాజీ మండల అధ్యక్షులు ఆదిరమణారెడ్డి యాదయ్యగౌడ్‌తో పాటు పలువురు ఆయన వెంబడి ఉన్నారు. అనంతరం సాధు వెంకట్రెడ్డి మాట్లాడుతూ బాలానగర్ జాతీయ రహదారి నుంచి డబుల్ రోడ్డు చేస్తానన్న ఎమ్మెల్యే నేటి వరకు చేయలేదన్నారు. ఈ రోడ్డు గుంతలమయం కావడంతో ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు అందుకే పెద్ద రేవెల్లి గ్రామానికి ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.



కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

గండీడ్ : పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి.రామ్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జంగం రెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామంలో మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,జన్మదిన వేడుక నిర్వహించారు. కార్యక్రమంలోఎంపీటీసీబాలయ్య,శ్రీనివాస్ రెడ్డి, గ్రామ యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల,నారాయణపేట
గురువారం నవంబర్ 09,2023 www.navatelangana.com

సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం



ఉండవల్లి : భారత కాటన్ సంస్థద్వారా పత్తి పండించిన రైతు నుంచి నేరుగా సెంట్రల్ ప్రభుత్వమే గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు గద్వాల జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పవతమ్మ తెలిపారు. గురువారం మండలంలోని శ్రీ వరసిద్ది కాటన్ మిల్లు లో సీసీఐ ద్వారా నాణ్యతమైన పత్తికి 7 వేల ఇరవై రూపాయలు గిట్టుబాటు ధరతో 8 శాతం తేమ పత్తిని కొనుగోలు చేస్తున్నట్లు జిల్లా అధికారి తెలిపారు. రైతులు నాణ్యతమైన పత్తిని తీసుకొని వచ్చి వ్యవసాయ అధికారి ధ్రువీకరణ పత్రంతో ఆధార్ కార్డు బ్యాంకు ఖాతా బుక్ పాస్ వంటివి తప్పనిసరిగా తీసుకుని రావాలని కోరారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా నేరుగా సీసీఐ ద్వారా కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ముందుగా ఆన్లైన్లో నమోదు చేసుకుని వ్యవసాయ అధికారి అంగీకార పత్రం ద్వారా కేంద్రానికి పత్తి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ వన్ సెక్రెటరీ నరసింహులు సీసీఐ అధికారులు అలంపూర్ చౌరస్తా మార్కెట్ సెక్రెటరీ ఎల్ల స్వామి , ఆపరేటర్ శరత్ కుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

- ఎంపీపీ విజయకుమార్



గట్టు : అధికారులు అందుబాటులో ఉండాలని ఎంపీపీ విజయకుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విజయ్ కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. విద్య పై ఎంఈఓ కొండారెడ్డి మాట్లాడుతూ నవంబర్ ఒకటవ తేదీ నుంచి సీఎం బ్రేక్ ఫాస్ట్ సెంటర్‌ను మాచర్ల బలిగెరా బస్వాపురం గొర్లఖాన్దొడ్డి గ్రామాలలోని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పాఠశాలలోని సక్సెస్ అయితే మిగతా పాఠశాల కూడా ప్రారంభిస్తారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్ఓ హుస్సేన్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఆరు పడకల గది ఉందని, దానిని 30 పడకలను చేస్తే రోగులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. సాధారణ ప్రసవాలు జరుగుతాయన్నారు. అంతే కాకుండా హాస్పిటల్ లో రెగ్యులర్ డాక్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎంపీపీ విజయకుమార్ మాట్లాడుతూ గ్రామాలలోని పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలన్నారు. ఎలక్షన్ టైం లో పనులు కూడా అధికారులే చేయాలన్నారు. గ్రామాల్లోని నీరు, విద్యుత్, డ్రైనేజీ సమస్యలను చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలోని వైస్ ఎంపీ మేకల సుమతి రామాంజనేయులు , ఎంపీడీవో చెన్నయ్య , వివిధ గ్రామాల చెట్టు ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకం కావాలి

- ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్



గట్టు : బహుజనులంతా ఐక్యం కావాలని ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ కోరారు. బుధవారం మండలంలోని అంతంపల్లి గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన గొంగళ్ల రంజిత్ కుమార్‌కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ నడిగడ్డ అభివృద్ధి మార్పునకు గద్వాల నియోజకవర్గ ప్రజలు ఐక్యం కావాలని కోరారు.కుటుంబపాలనలో నడిగడ్డకు ఒరిగిందేమీలేదని, బంగ్లా కుటుంబ పాలనకు ఓటుతో బుద్ది చెప్పాలన్నారు. నడిగడ్డ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి సింహం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చి బాబు, జిల్లా కార్యదర్శి లవన్న గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ఉపాధ్యక్షుడు దయాకర్,కార్యదర్శి నరేష్ ఆయామండల , గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

టాయిలెట్ల ప్రారంభం

గట్టు : మండలంలోని బోయలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన టాయిలెట్లను నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గొంగళ్ల పవన్ కుమార్ బుధవారం ప్రారంభించారు. పాఠశాలలో మహిళల టాయిలెట్స్ లేవని రంజిత్ కుమార్ దృష్టికి తీసుకురాగా, హైదరాబాదులోని స్ట్రీట్ కాజ్ ఎన్జీవో సహకారంతో పాఠశాలకు బాత్రూమ్‌ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు గొంగళ్ళ పవన్ కుమార్, శ్రీ వర్ధన్ రెడ్డి,ఎల్లేష్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

- బండ్ల సాయి సాకేత్ రెడ్డి
- ఇంటింటికీ కృష్ణన్న ప్రచారం

గట్టు : బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి అన్నారు. బుధవారం ఇంటింటికీ కృష్ణన్న ప్రచారంలో భాగంగా మండలంలోని బల్గేర గ్రామంలో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డికి సర్పంచ్ , బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే తనయుడికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ముందుగా దిగంబర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే తనయుడు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ కృష్ణన్న ప్రచార యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు మాట్లాడుతూ బల్గేర గ్రామాభివృద్ధికి మరోసారి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని గ్రామస్తులను కోరారు. నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంగా కేసీఆర్‌ని, ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాల య చైర్మన్ జంబు రామన్ గౌడ ,ఎంపీపీ జె. విజయ్‌కుమార్, జెడ్పీటీసీ బాసు శ్యామల, మండల అధ్యక్షులు రామ కృష్ణారెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు, పీఏసీఎస్ చైర్మన్ క్యామ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప, జిల్లా కో మెంబర్ ఇమామ్ సాబ్, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్ , బల్గేర రామకృష్ణ నాయుడు, గట్టు సాయికుమార్, బాసు నాయుడు, బాసు గోపాల్, కురువ చిన్నఈరన్న, ఎరుకల భీమన్న,ఎండి నూర్ పాషా, రాజగోపాల్, డీఆర్ నాయుడు హరి మునియప్ప, పుల్లారెడ్డి,విజయ్, డీ ఆర్ రాజు, వెంకటేష్, జీ. మోహన్ గౌడ్, రాజప్ప, నాగయ్య, రమేష్, శేఖర్, హరీష్, రామాంజనేయులు, ప్రసాద్,రాజు, సామేలు, గద్వాల తిమ్మప్ప, శాంతప్ప,తిమ్మారెడ్డి, రాముడు, గోవిందు , సిద్ధూ, నరసింహులు, తిమ్మప్ప, నవీన్, యూత్ అధ్యక్షులు సంతోష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆనంద్, కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం



మరికల్‌లో..

మరికల్ : కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి చిట్టెం పర్ణికారెడ్డికి ఓటు వేయాలని మండలకేంద్రంలో బూత్‌ల వారీగా ప్రచారం జోరుగా కొనసాగుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ హామీలు ,మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధులకు పెన్షన్, యువ వికాస తదితర పథకాలపై కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ సీని యర్ నాయకులు మండలంలోని మాద్వార్ , ఎలిగండ్ల, ఇబ్రహీంపట్నం, పెద్ద చింతకుంట రాకొండ తదితర గ్రామాల్లో మాజీ సర్పంచ్ నర హరి, జయసింహ రెడ్డి , మోహన్ రెడ్డి, పెద్ద చింతకుంటలో అంజిలిరెడ్డి,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేశారు. పూసలపాడులో కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, భీమ్ రెడ్డి ,రవికుమార్ రెడ్డిలు హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం జోరందుకుంది. ఇబ్రహీం పట్నంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి ఓటు వేయాలని సీనియర్ నాయకులు సత్యనారాయణ, జనార్ధన్, కాంగ్రెస్ కార్యకర్తలు పచారం చేశారు. ఎలిగెండ్ల, పసుపుల గ్రామాల్లో మాజీ సర్పంచ్ హనుమంతు, మాజీ ఉపసర్పంచ్ చిన్న బాలు, ఆనందు, వార్డ్ మెంబర్ రామలింగప్పలు ప్రచారం చేపట్టారు. అప్పంపల్లి, మద్వార్, రెడ్డి, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి , మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ దస్తున్న, రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు చేతి గుర్తుకు ఓటు వేయాలని జోరుగా ఇంటింటి ప్రచారం కొనసాగించారు. మరికల్ మండల కేంద్రంలో సీనియర్ మహిళా నాయకురాలు వినీతమ్మసూర్య మోహన్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీ వీరన్న, గొల్ల కృష్ణయ్య, జె మల్లయ్య, యువకమండలి అంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, కొప్పి మహేష్, వార్డ్ మెంబర్ రామకృష్ణారెడ్డి, కష్పె నాగరాజ్, జి గోవర్ధన్, పెంట మీది రాములు ,సత్తయ్య, మంగలి రఘు, తిరుపతయ్య, లైసన్ రఘు, యువ నాయకులు ప్రచారం చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక..

గట్టు : మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల లింగాపురం, ఆలూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు 100 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పాల్వాయి భాస్కర్ రెడ్డి, విశ్వనాథ్ గౌడ్ (అడ్వకేట్), వాల్మీకి నర్సింహులు, వాల్మీకి రామఅంజనేలు, కుమ్మరి జ యన్న, లాజర్, సోమ శేఖర్ గౌడ్, చంద్ర శేఖర్ గౌడ్, వడ్డే రామ అంజనేయులు, వడ్డేముని, సునీల్, సురేంద్ర, జయన్న, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు..

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు అందజేశారు. ఆమె వెంబడి న్యాయవాది షఫీవుల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీదేవి , బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ బాబు, ఆనంద్ గౌడ్ ఉన్నారు.



ధరూర్‌లో..



బీఆర్ఎస్‌లో చేరిక

మరికల్ : మరికల్ మండల కేంద్రంలో బుధవారం రాజమూర్ కొండారెడ్డి, జగదీష్ ఆధ్వర్యంలో రాజమూరి రామ్‌రెడ్డి నారాయణపేట బీఆర్ఎస్ కార్యాలయంలో ఎస్ రాజేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఓస్‌లో చేరారు.ఆయనకు ఎమ్మెల్యే ఎస్ రాజేందర్‌రెడ్డి కండువా కప్పీ ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జగదీశ్వర్, రాజమూరి కొండా రెడ్డి , కర్లీ కృష్ణయ్య, నర్సిములు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



గట్టు : మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ప్రిన్సిపాల్ గోపీలత ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న 407 మంది విద్యార్థులకు మూడు నెలలకు ఒకసారి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఈ వైద్య పరీక్షలు గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ జయరాం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు విధిగా వ్యాక్సిన్ వేయించాలి

- వైద్యులు రిజియాన



ఉండవల్లి : సెంట్రల్ టీం పర్యవే క్షణలో బుధవారం తనిఖీలు చేపట్టారు. మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రిజియాన ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ తనిఖీ చేసింది. పిల్లలకు తప్పని సరిగా టీకాలు వేయించాలని, పద్ధతులు ఏఎన్ఎంలు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ భద్రపరిచే గదులను పరిశీలించారు. చికిత్స అందించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అమరాయికి చేరు కొని అక్కడ పిల్లలకు వ్యాక్సినేషన్ విధానంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చంద్రన్న , రాజు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కల్వకుర్తిని సుందరంగా మారుస్తా..

- రణభేరి.. ప్రగతి అస్త్రంగా మా జయభేరి.
- విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జయపాల్ యాదవ్
- అభివృద్ధి తన అస్త్రం అని వాఖ్య
- ప్రజల ఆశిస్సులతో మరోసారి గెలుస్తాను
- నియోజకవర్గంలో పెరుగుతున్న మద్దతు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రగతి చూపాం.. పనులు చేశాం.. నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాం.. నిరుపేదల కోసం ఎన్నెన్నో పథకాలు తెచ్చాం.. మరెన్నో అభివృద్ధి పనులు చేయాల్సి ఉంది.కల్వకుర్తిని సుందరంగా మారుస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. పట్టణంలోని తన సొంత నివాసంలో గిరి కొత్త పెళ్లి గ్రామానికి చెందిన కార్యకర్తలను గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గ గత దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందంటే దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఆయన రూపొందించిన పథకాలు నిరుపేదలకు ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చాయన్నారు. ఇక తాను వ్యక్తిగతంగా నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి గురించి ప్రజలకి తెలుసని వివరించారు. భారీ ఎత్తున రహదారుల నిర్మాణం, విజయవంతంగా ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం సహాయనిధి,పురపాలికతో పాటు పలు పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. సాగునీటి కోసం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ తాగునీరు అందిస్తున్నామన్నారు. ఎన్నికల తర్వాత వినూత్న కార్యక్రమాలతో రైతుల ముందుకు వస్తుందని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలలో నర్సరీలో ఏర్పాటు ద్వారా, హరితహారం కార్యక్రమం ద్వారా పచ్చదనాన్ని పెంచి పోషించడం జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఇలాంటి పథకాలు నిరుపేదలకు వరంగా మారితే, రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు రైతుల జీవితాలను మార్చేశాయి అన్నారు. ముఖ్యంగా రైతుబంధు పింఛన్లు పెంచడమే గాక మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం 3000 భృతి 400 కి గ్యాస్ సిలిండర్ వంటివి అందజేస్తామన్నారు. కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో ఉన్నవి మాత్రమే కాకుండా మరెన్నో పథకాలు ప్రజల ముందుకు తెస్తారన్నారు. తనకు మరోసారి అవకాశం కలిగిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా రూపొందిస్తానని వెల్లడించారు.

సాదాసీదాగా నామినేషన్ : రంగు ఆర్భాటం లేకుండా ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ 5 మందితో కలిసి ఉదయం 10 గంటలకు నేరుగా రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వెళ్లి తన నామినేషన్ పత్రాన్ని సమర్పించారు.కల్వకుర్తి నియోజకవర్గం లో విజ్ఞులైన ఓటర్లు ఇప్పటికే ఎవరికి ఓటు వేయాలో నిర్ణయించుకున్నారని తెలిపారు. డిసెంబర్ 3 తేదీన బ్యాలెట్ బాక్స్‌లో తన విజయం పదిలం కాబోతున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు

బీఆర్ఎస్ అభ్యర్థిగా జైపాల్ యాదవ్ నామినేషన్

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బుధవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, జడ్పీటీసీలు ఉప్పల వెంకటేష్, విజితా రెడ్డి, దశరథ్ నాయక్ తదితరులతో కలిసి ర్యాలీగా వచ్చిన ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు పట్టణంలోని వివిధ దేవాలయాలలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్షగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడితేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చడం జరిగిందని చెప్పారు.



గ్రామాలల్లో బీఆర్ఎస్ ఖాళీ

- వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మెగారెడ్డి
- పాత కొత్త తేడా లేదు
- కార్యకర్తలు అందరిని గుండెల్లో పెట్టుకుంటాం



నవతెలంగాణ -వనపర్తి రూరల్

బీఆర్ఎస్ గ్రామాలల్లో ఖాళీ అవుతోందని, పాత కొత్త తేడా లేదు, కార్యకర్తలు అందరిని గుండెల్లో పెట్టుకుంటానని వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూ డి మెగా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి ఎప్పుడొచ్చామన్న సంగతి పక్కకు పెట్టి కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందా లేదా అనే అంశాన్ని లెక్కలోకి తీసుకోవాలని ఈనాడు కాంగ్రెస్ పార్టీలోకి వేలాదిగా కార్యకర్తలు చేరుతున్నారని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని పాత కొత్త అనే తేడా ఉండకుండా కాంగ్రెస్ కార్యకర్తలు అందరిని గుండెల్లో పెట్టి చూసుకుంటానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోనియాగాంధీ తో పాటు మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి జిల్లాల చిన్నారెడ్డి సహకారంతో తనకు టికెట్టు లభించిందని వారి ఆశీర్వాదం మేరకే నేను ముమ్ముందు కూడా పార్టీ అధిష్ఠానం మేరకే నడుచుకుంటానని తెలిపారు. కేవలం 5 రోజులు ప్రతి కార్యకర్త నా గెలుపు కోసం కష్టపడితే ఐదు సంవత్సరాలు నేను మీకు పెద్ద జీతగాడిలా పనిచేస్తానని ఆయన కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ తక్కువ సమయంలో ఎవరి గ్రామంలో వారే నిరంతరాయంగా పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం మీ దగ్గర గ్రామాల నుంచి టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని మెగా రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ నెల 10న వేసే నామినేషనుకు నియోజవర్గ పరిధిలోని ప్రతి ఒక్క గ్రామం నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ చెరువులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర పరిశీలకులు లక్ష్మీ మంజుల చంద్రశేఖర్ రెడ్డి సునీతాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులుగా మేము పనిచేస్తున్న చోట ప్రతి కార్యకర్త లక్ష మెజారిటీ వచ్చే విధంగా పనిచేయాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ పిచ్చారెడ్డి ,మాజీ జెడ్పిటిసిలు కే రవీందర్ రెడ్డి రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, క్యామ వెంకటయ్య ,రమణ, సర్పంచులు రాధాకృష్ణ ,జయంతి ,సతీష్ ,వెంకటస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ బ్రహ్మచారి షకీల్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు, కేశవులు జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, మాజీ సర్పంచులు సత్య శీలా రెడ్డి , సురేష్ ,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



మూగజీవుల 'గోస'

- పాడి రైతుకు ప్రోత్సాహమేదీ ?
- మూగ జీవులకు అందని వైద్యం
- పాడి రైతుకు పట్టించుకోని పాలకులు

అంబులెన్స్ వెటర్నరీ డాక్టర్ రాలేదు. ప్రభుత్వం, పాలకులు ఆర్థికంగా ఆదుకోవాలి. మొబైల్ వెటర్నరీ సర్వీసెస్ ప్రాజెక్ట్ హెల్ప్ లైన్ నెంబర్1962 కి ఉదయము ఏడు గంటలకు సమాచారం ఇవ్వగా స్పందిండం లేదని రైతు తెలిపారు. ఇప్పటికైనా .అత్యవసర పశువైద్య సేవలను అందించాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.



నవతెలంగాణ - ఉప్పునుంతల

అచ్చంపేట నియోజకవర్గం అంకిరోనిపల్లి పల్లి గ్రామానికి చెందిన యువ పాడి రైతు మూడవత్ చందూలాల్ నాయక్ విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాక నిరుద్యోగిగా ఉప్పునుంతల మండలం పరిధి శివారులో తన వ్యవసాయ పొలంలో పాడి పరిశ్రమ షెడ్డు నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకొని పాడి రైతుగా లక్షలలో అప్పులు పెట్టి బర్లను కొనుగోలు చేసి పాడి రైతుగా ఉపాధి పొందుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత నెలలో అక్టోబర్ 22న ఒక సంవత్సరం వయసులో ఉన్న బర్రెదూడ అవస్థతకు గురైనట్లు తెలిపారు. రైతు మొబైల్ వెటర్నరీ సర్వీసెస్ ప్రాజెక్ట్ హెల్ప్ లైన్ నెంబర్1962 కి ఉదయము ఏడు గంటలకు సమాచారం ఇవ్వగా స్పందించిన వెటర్నరీ సిబ్బంది 10 గంటలకు వస్తానని చెప్పినా డాక్టర్లు గంటల కొద్ది వేచి చూసిన జంతువుల అంబులెన్స్ రాకపోవడం పట్ల రైతు మరల డాక్టర్లను సంప్రదించగా ఫలితం దక్కలేదు. వెటర్నరీ డాక్టర్ పాడి రైతుకు పోన్లలో స్పందిస్తూ మేము రాలేకపోతున్నాం ప్రైవేట్ గా మందులు తెచ్చుకొని చూపించుకోమన్నారు. పాడి రైతు సమయం ఆలస్యమైన మీరే రావాలని డాక్టర్లను కోరారు. సాయంత్రం కావస్తున్న అంబులెన్స్ వెటర్నరీ డాక్టర్ రాలేని ఎడల బర్రె దూడ ఆరోగ్యం విషమించి రాత్రి 7 గంటలకు మృతి వాత పడింది. దూడ విలువ 30 వేలుగా ఉంటుందని ప్రభుత్వం, పాలకులు ఆర్థికంగా ఆదుకోవాలని పాడి రైతు కోరారు. 1962 కి కాల్ చేసినప్పుడు సకాలంలో చికిత్స అందజేసి మరియు జంతువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో, జంతువు ఉత్పాదకతను పెంచడం, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుస్తుంది.అత్యవసర పశువైద్య సేవలను అందించడం సంక్లిష్టమైనది, ఎందుకంటే వివిధ జాతుల జంతు రోగులను నియంత్రించడం మరచి మూగజీవులకు అవస్థత పట్ల అధికారులు, పాలకులు బాధ్యత లేనట్లుగా వ్యవహరిస్తున్నట్లుగా తెలుస్తోంది.

ఒక వెహికల్ ఉండడం పట్ల సమస్యగా మారింది.

ఆరోజు కేసులు ఎక్కువగా ఉండే, నియోజకవర్గానికి ఒకటే వెటర్నరీ అంబులెన్స్ వెహికల్ ఉండటం వల్ల కొన్ని కేసులకు అందుతున్నాము కొన్ని కేసులుకు అందలేకపోయాం ఒక వెహికల్ ఉండడం పట్ల పెద్ద సమస్యగా సమస్యగా మారింది.

పశువుల అంబులెన్స్, వెటర్నరీ డాక్టర్ హరీష్

బర్రె దూడకి రెండు రోజుల క్రితం సుస్తీ



1962 హెల్ప్ లైన్ నెంబర్ కి ఉదయం 7 గంటలకు ఫోను చేశాను పది గంటలకు వస్తామని చెప్పి మధ్యాహ్నం ఒకటి కావస్తున్న రాలేదు, అంబులెన్స్ వెటర్నరీ డాక్టర్ నాకు ఫోన్ చేసి వెహికల్ రాదు ప్రైవేట్ గా మందులు తీసుకుని చూపించుకోండి అన్నారు. మీకు ఆలస్యమైన రావాలన్నా కానీ రాలేదు దూడ పరిస్థితి విషమించి చనిపోయింది. మీడియాకు ఇస్తా అని డాక్టర్ తో చెప్పగా వాళ్లే కట్టిస్తారు అని అన్నాడు. వాళ్లు సహకరించినందుకే దూడ చనిపోయింది. పాడి పరిశ్రమ పెంచుకోవాలనుకున్న వాళ్లు కూడా సహకరించాలని కోరుతున్నాం

మూడవత్ చందులాల్ నాయక్, పాడి రైతు

బీఆర్ఎస్‌లో జోష్

(మొదటి పేజీ తరువాయి)

నాగర్ కర్నూల్ ,మహబూబ్‌నగర్ ,గద్వాల ,వనపర్తి, నారాయణపేట జిల్లాలో పరిధిలోవివిధ పార్టీల నుంచి పలువురు గత 15 రోజులుగా ఎమ్మెల్యేలు పార్టీ క్యాంపు కార్యాలములో బీఆర్ఎస్ లో చేరుతున్నారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నారు. ప్రధానంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా టికెట్ రచించిన సీనియర్ నాయకులు మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డికి అవకాశం ఇవ్వలేదు. దీంతో ఆయన బీఆర్ ఎస్ పార్టీలో చేరిపోయారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి కూచికుల్ల రాజేష్ రెడ్డి ఓడించి తీరుదామని శపథం చేస్తున్నారు. జడ్చర్ల టికెట్ ఆశించిన ఎర్రశేఖర్ భంగపడ్డాడు. అక్కడ అనిరుద్ రెడ్డికి టికెట్ ఇచ్చారు. దీంతో ఎర్రశేఖర్ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఓడించడానికి నియోజకవర్గం మొత్తం కలియ తిరుగుతున్నారు. దేవరకద్ర నుంచి ప్రదీప్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ నుండి పోటీ చేస్తానని ప్రచారం చేసుకున్నారు. అయితే ఇక్కడి నుండి డిసిసి అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డికి అవకాశం కల్పించడంతో ఆయన మనస్థాపానికి గురయ్యారు. జిల్లా కార్యాలయాన్ని విధ్వంసం చేశారు. అక్కడితో ఆగకుండా పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిని ఓడిస్తానని చెబుతున్నారు. మహబూబ్ నగర్‌లోనూ స్థానికులను కాదని మాజీ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డికి టికెట్ ఖరారు చేశారు. దీంతో నారాయణపేట లోను మాజీ డిసిసి అధ్యక్షులు శివకుమార్ రెడ్డిని కాదని వెంకటేశ్వర్ రెడ్డి కూతురు పర్మికా రెడ్డికి అవకాశం కల్పించారు. గద్వాల లోను ఇదే పరిస్థితి నెలకొంది. డీ సీ సీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డిని కాదని అక్కడ జెడ్పి చైర్ పర్సన్ సరితా తిరుపతయ్యకు అవకాశం కల్పించారు. కాంగ్రెసులో ఉండి టికెట్ ఆ షించిన వారంతా తిరిగి బిఆర్ఎస్ లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెబుతున్నారు. రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటిని అందిస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలనను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని ప్రచారం చేసు కుంటున్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ ఎస్ లో చేరుతున్నారని చెబుతున్నారు . దేశ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతారని ఆశాభావం వ్యక్తం వ్యక్తం చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో కల్వకుర్తి వనపర్తి దేవరకద్ర నారాయణపేట గద్వాల దేవరకద్ర తదితరు నియోజకవర్గాలు భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమంటున్నారు.



స్థానిక నాయకులు సంజీవ్ ముదిరాజ్ ఎన్పీ వెంకటేష్ ఊబేదుల్లా కోత్వాల్ పార్టీ పట్ల అంటి ముట్టనట్టుగా వ్యవహ రిస్తున్నారు.

ప్రభుత్వ వ్యతిరేక ఓట్ల పైనే భారం

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను తమ వైపు తిప్పుకోవడానికి విష్ణు ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా నిరుద్యోగులు మహిళలు విద్యార్థులు దళిత బంధువులకు సంక్షేమ పథకాలు అందరివారు రాష్ట్ర ప్రభుత్వంపై అసహనం తో ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉంచడంలో కాంగ్రెస్ విఫలం చెందుతోంది. సీట్లు రానివారు కాంగ్రెస్ కు దూరమై టిఆర్ఎస్ గెలుపుకు మార్గం సుగమము అయ్యింది.

కంకర పరిచారు.. తారు మరిచారు

- కల్వర్టు లేక ప్రజల అవస్థలు
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ -మల్దకల్

మండల పరిధిలోని చర్ల గార్లపాడు గ్రామానికి వెళ్లే రహదారిలో గల వాగు పై కల్వర్టు నిర్మించకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోరున వర్షాలు పడే సమయంలో వాగు పొంగిపొర్లి గ్రామస్తులు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. గ్రామం నుండి ఎలుకూరు రోడ్డు లో గల ఈ కల్వర్టు నిర్మాణం చేపడితే ఇబ్బందులు తొలగుతాయని తెలిపారు.



కంకర పరిచారు.. తారుమరిచారు...



చర్ల గార్లపాడు గ్రామం నుండి ఎల్కూరు ఆర్ అండ్‌బి రహదారి వరకు గల రోడ్డుపై కంకర వేశారు కానీ తారు వేయడం మరిచారు. దీంతో వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు నెల కొన్నాయని తెలిపారు. వెంటనే తారు రోడ్డు పనులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలని కోరారు.

గ్రామాలు అభివృద్ధి చేశాం.. ధైర్యంగా ఓటు అడుగుతున్నాం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి
- సూరారంలో ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అప్పటినుంచి గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేశామని అందుకే మళ్ళీ ఓటు అడుగుతున్నామని టిఆం ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళ వారం రాత్రి మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం లో భాగంగా ఓటర్లను వేడు కున్నారు. రైతులకు .గృహనీలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నా మన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి





తాగునీరు అందిస్తున్నామని ఇది ఏ రాష్ట్రంలో లేదని కేవలం మన తెలంగాణ రాష్ట్రంలోనే దేశంలో నెంబర్ వన్ గా ముందుకు సాగుతుందన్నారు. రైతులకు భీమా పథకం పంట బీమా, గీతా కార్మికులకు, పెన్షన్లు వృద్ధు లకు వితంతువులకు వికలా ంగులకు పెన్షన్లు ఇచ్చి ఆదు కుంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆయన అన్నారు. గ్రామాల నుండి గిరిజన తండాల వరకు వీటి రోడ్లు ఏర్పాటు చేశామని ఇంకా కొన్ని మిగిలిపోయిన తాండలకు బీటీ రోడ్లు నేర్పిస్తే ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. రైతులకు నేరుగా తాము పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల వద్దనే కొని వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్చర్ల నియోజకవర్గానికి ఓ ప్రాధాన్యత ఉందని జడ్చర్లను ఇంక మోడల్ సిటీగా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. మిషన్ కాకతీయ వలన ప్రతి గ్రామంలో చెరువులలో కుంటలలో నీరు జలకలా అనిపిస్తుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో స్మశానవాటికలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. రైతులు సభలు సమావేశాలు సూచనలు సలహాలు చేసుకో వడానికి రైతు వేదిక భవనాలను నిర్మించామని ఆయన అన్నారు. అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని ఆయన అన్నారు. అందుకే ధైర్యంగా ఓటు అడుగుతున్నామని ఓటర్లను వేడుకున్నారు. ఒకసారి అవకాశం ఇవ్వాలని మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేస్తామని ఆయన అన్నారు. మండల పరిధిలోని సూరారం. గంగాధర్ పల్లి, మేడిగడ్డ కురువ గడ్డ తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట మండల టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రాత్రి ఒక పార్టీ పగలు మరోక పార్టీ

అవాకైనా మండలవాసులు





నవతెలంగాణ - వంగూరు

వంగూరు మండల కేంద్రానికి చెందిన కొందరు వ్యక్తులు రాత్రి కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సతీమణి ఆధ్వర్యంలో రాత్రి పూట కాంగ్రెస్‌లో చేరి ,మరల ఒకరోజు గడవకముందే పగలు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.

మండలవాసులు అవాకయ్యారు. ఒకప్పుడు నాయకుల చుట్టూ ఓటర్లు తిరిగేవారు కానీ ప్రస్తుతం ఉన్న సమయంలో నాయకులే ఓటర్ల చుట్టూ తిరగడం విడ్డూరంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు

ఇంటింటికీ బీఆర్ఎస్



నవతెలంగాణ- ఉండవల్లి

భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా అలంపూర్ నియోజకవర్గం నుంచి బీఫారం విజయానికి అందించారు. ప్రచార మాత్రం జోరుగా సాగుతూ. భారత రాష్ట్ర సమితి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సంక్షేమ పథకాలు అభివృద్ధి వంటి నీ ఆదర్శంగా తీసుకొని మూడోసారి ముఖ్యమంత్రిని చేసే బాధ్యత మన పైన ఉన్నదన్నారు. ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అఖండ విజయాన్ని ఇవ్వాలని అభ్యర్థి విజయుడు కోరారు. ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి సహకారంతో ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని వారు హామీ ఇచ్చారు బుధవారం నాడు జల్లాపురం మారమునగాల పల్లెపాడు గ్రామాల్లోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గజేంద్ర రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరమేష్ రెడ్డి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయని బీఆర్ఎస్‌కి గుణపాఠం చెప్పాలి

- 6 గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు
- ఎన్నికల ప్రచారంలో కసిరెడ్డి నారాయణరెడ్డి..



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తాయని చెప్పారు. చారకొండ మండలం జూపల్లి, తదితర గ్రామాలలో ఆయన జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చేతగానితనం వల్ల కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి విషయంలో వెనకబడిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడంలో ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. నియోజవర్గ ప్రజలకు విద్య, వైద్యం అందించడంలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యారెంటీ పథకాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తామని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల 2500 ఇస్తామని, 500 కే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని, 15 లక్షల వరకు రైతుబంధు ఇస్తామని అన్నారు. అధికార పార్టీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలు ఇస్తామని ఇప్పటికీ అధికార పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ ప్రొసీడింగులు సృష్టించి లబ్ధిదారుల పేర్లతో ప్రచారం చేస్తున్నారని ఈ విషయంపై ప్రజలు అధికార పార్టీ నాయకులను నిలదీయాలని కోరారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కల్వకుర్తి నియోజకవర్గం లో అధికార పార్టీ అభ్యర్థికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధి పైనే ప్రత్యేక దృష్టిసారించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని విద్యారంగంలో మరింత అభివృద్ధి చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి వెంకటయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ బాలరాజు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

నవతెలంగాణ 6
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్ కర్నూల్
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

మాదిగ కులాల విశ్వరూప మహాసభ కరపత్ర ఆవిష్కరణ

నవతెలంగాణ అచ్చంపేట

నవంబర్ 11 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరుగనున్న మాదిగల విశ్వరూప మహాసభ కు సంబంధించిన కరపత్రాలను అచ్చంపేట మండలం చెన్నారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ అచ్చంపేట మండల అధ్యక్షులు గుడ్డటి ప్రవీణ్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు కొమ్ము రాంప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప మహా సభ కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడ్డటి ప్రవీణ్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యసాధన అనేది మాదిగ మరియు ఉపకులాల సుదీర్ఘ కాల ఆకాంక్ష, విద్య ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో అమలు అవుతున్న ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలను జనాభా ప్రతిపదికన ఏసీలలోని అన్ని కులాలకు పంచాలనేదే ఎమ్మార్పీఎస్ లక్ష్యమన్నారు.

అందుకు ఎస్సీ వర్గీకరణ ద్వారానే తప్ప మాదిగ,ఉప కులాల ప్రజలకు విద్యా, ఉద్యోగ,సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధిలోకి రావడానికి వేరే మార్గం లేదన్నారు. ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో గత 29ఏళ్లుగా అలు పెరగని పోరాటం జరుగు ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు గుడ్డటి నిరంజన్ , ఉస్సేన్,ఐక్యయ్య, బాలస్వామి, సాయిలు, గంగయ్య,మల్లేష్,రాజు,మధు బిట్టు,తిరుపతి,నరేష్, పాల్గొన్నారు.

3811 లీటర్ల మద్యం సీజ్

- 914 మంది బైండ్ ఓవర్
- 23 ఆయుధాలు స్వాధీనం
- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

కందనూలు : తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ 30 న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులోకి ఉంది కావున నాగర్ కర్నూల్ జిల్లాలో 24ఐ7 ముమ్మర తనిఖీలు చేశారు.దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 275 క్యాష్ సీజ్ కేసులు చేసి 2,08,60,558 /- క్యాష్ ని సీజ్ చేయడం జరిగింది , మొత్తం 290 లిక్కర్ కేసులు చేసి 3811 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగింది అందులో 1214 లీటర్ సారా ,2596 లీటర్ల బీర్లు %క్కీవీకీ% సీజ్ చేయడం జరిగినది సీజ్ అయిన లిక్కర్ అమౌంట్ అందజ 20,04,686 /-, అలాగే 466 బైండ్ ఓవర్ కేసులు చేసి 914 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగినది అని , 23 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ శ్రీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగం జనార్దన్ రెడ్డి నివాసంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీకి చెందిన 5వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్,1వ వార్డు కౌన్సిలర్ ఇందిర శ్రీను , పెద్దపూర్ ఎంపీటీసీ కవిత సుధాకర్ , అల్లపూర్ ఎంపీటీసీ, కరుణాకర్ , సీనియర్ నాయకులు లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇంఛార్జి మద్దెల చంటి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డా. నాగం శశిధర్ రెడ్డి, పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండలంలోని అవంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ బిజెపి, సీపీఐ పార్టీలకు చెందిన 50 మంది ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఉన్న పార్టీ కార్యాలయంలో వారికి నాగర్కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కార్యక్రమంలో నాయకులు మోహనా చారి రమేష్ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ముమ్మురంగా బీఆర్ఎస్ ప్రచారం

తెలకపల్లి : నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా మూడవసారి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో ఎంపిటిసి అతినారపు విజయలక్ష్మి మరియు మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి తో పాటు, ఎంపీటీసీ లక్ష్మమ్మ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు కాశమ్మ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

తెలకపల్లి :కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎం బాలగౌడ్, స్వామి, రాముడు, మల్లేష్ మండల పార్టీ నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్, వారణాసి శ్రీనివాసులు, మల్లేష్, శేఖర్, జిలాని బాబా, రామకృష్ణ, సతీష్ మండల, ఎస్ రామకృష్ణ, పాల్గొన్నారు.

కమ్యూనిస్టులకు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

నవతెలంగాణ- కందనూలు

తరతరాలుగా పీడనకు దోపిడీకి అన్యా యానికి గురవు తున్న అమాయక ప్రజల అభివృద్ధి ముఖ్యం కమ్యూనిస్టులకు ఓట్లు సీట్లు మాకు ముఖ్యం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ అన్నారు. నాగర్ కర్నూల్ లోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్య వర్గం సమితి సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్ , వి వెంక టయ్య, కే కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, పి విజయుడు,ఈ చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు

బీసీల ఐక్యతను చాటాలి

- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్



నవతెలంగాణ కందనూలు

బీసీల ఐక్యతను చాటాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో బుధవారం ముఖ్య నాయ కుల సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లా డుతూ.. ప్రధాన రాజకీయ పార్టీలు ప్రక టించి నటువంటి మేనిఫెస్టోలో బీసీ లు అంశాలు పొందుపరచకపోవడం బీసీ లను అవమానించడమేనని తెలి పారు. జిల్లాలో పోటీ చేస్తున్నటు వంటి బీసీ అభ్యర్థులకు పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీలకు వేసుకొని బీసీల ఐక్యతను చాటా లని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలను పది సంవత్సరాలుగా అన్ని రకా లుగా రాజకీయంగా ఆర్థికంగా మాయ మాటలతో నియంతృత్వ ధోరణితో అణిచివేసిందన్నారు. ఓటు బ్యాంకుగా వాడు కునే పార్టీలకు ఈసారి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పారిశ్రా మిక రంగాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీలకు జనాభా తమా షా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తేనే శాశ్వత పరిష్కారం అవుతోందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ జిల్లా కన్వీనర్ ఎం రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య, రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్,జిల్లా నాయ కులు కుట్ర శ్రీనివాసులు, తిరుపతయ్య, సుధాకర్ గౌడ్ పబ్బతి, శ్రీనివాసులు, బీసీ యువజన సంఘం నాయకులు విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కల్వకుర్తిలో..

వంగూరు : మండలంలోని పలు గ్రామాల యువ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య ఆధ్వర్యంలో 300 బైకులతో ర్యాలీ నిర్వహిస్తూ గ్రామాలలో కాంగ్రెస్ నినాదాలు చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి బొమ్మ వేసిన పెద్ద కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : రాబోయే సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా రని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము అన్నారు బుధవారం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరి ంచుకుని జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సంబరాలు చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు హరీష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి దినేష్ మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఐ ఎన్ టి యు అసెంబ్లీ అధ్యక్షులు రాము కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపిరెడ్డి కౌన్సిలర్లు నిజాముద్దీన్ శ్రీనివాసులు నాయకులు సలీం సోషల్ మీడియా కోఆర్డినేటర్ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు

కల్వకుర్తి : టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, రాహుల్, నాని యాదవ్, పడకంటి వెంకటేష్, సంతోష్ యాదవ్, చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తిమ్మాజిపేట మండల కేంద్రంలోపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను దానం బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దానం బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ బహదూర్ ఉస్మాన్ రావుఫ్ అశోక్ రెడ్డి దేవస్వామి కాళ్ళ వరుణ్ లక్ష్మీనారాయణ సహదేవ్ తదితరులు ఉన్నారు.

ప్రగతికి తొలిమెట్టు ప్రశ్ననే



తాడూర్ : ప్రగతికి తొలి మెట్టు ప్రశ్ననే జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నారు. సైన్సు పరిశోధనలు వై జ్ఞానిక ఆవిష్కరణలు శాస్త్రీయ దృక్పథం ప్రగతి చైతన్యం శాస్త్రీయ భావాల వంటి అంశాలపై జరుగుతున్న దాడికి నిరసిస్తూ ప్రశ్ననే ప్రాముఖ్యతను తెలియజేసే అని అన్నారు. ఈ సందర్భంగా విధంగా జాతీయ శాస్త్రీయ దృక్పథ ప్రచార ఉద్యమం లో భాగంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆల్ ఇండియా పీపుల్ సైన్స్ నెట్వర్క్ పిలుపు మేరకు జెవివి రాష్ట్ర,జిల్లా కమిటీలు ప్రజలకు విద్యార్థులకు వివిధ రూపాల్లో ప్రశ్నపై అవగాహన కల్పించేందుకు ప్రగతికి తొలి మెట్టు ప్రశ్న అనే పోస్టర్‌ను తాడూరు మం డల విద్యాధికారి భాస్కర్ రెడ్డి జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కురుమయ్య, అనిల్ రెడ్డి , శ్రీకాంత్, వెంకటయ్య, పాతిమారెడ్డి, రాఘవేందర్, చెన్నయ్య సిఆర్పిలు నరేందర్ యాదయ్య ఉన్నారు.

'హర్షవర్ధన్ రెడ్డిని గెలిపిద్దాం '

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

కల్వకోల్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన బీరం హర్షవర్ధన్ రెడ్డికి అధిక మెజార్టీ చేస్తామని బిఆర్ఎస్ నాయ కులు కాంట్రాక్టర్ (ఉప్పరి) కొండా శ్రీని వాసులు ధీమాను వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని కల్వకోలు గ్రామం లో కొండా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటి ంటి ప్రచారాన్ని చేపట్టారు, .రెండోసారి హర్షవర్ధన్ రెడ్డి గెలుపు తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు



పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని నారాయణ పల్లి మాజీ సర్పంచ్ పార్వతమ్మ ,గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, యువకులు, అలాగే దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన 30 మంది ఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, యువకులు, బుధవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ వి సత్యం, పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో దేవుని తిరుమలాపూర్ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, వార్డు సభ్యులు రాగుల శ్రీనివాసు రెడ్డి, మరికల్ వార్డు సభ్యులు కొల్లె ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు హనుమంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, మండల ప్రస్తుత,మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వెల్దండ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ ఎంపీపీ జయ ప్రకాష్ , జియగుడా కమెల అధ్యక్షులు జక్కుల జంగయ్య యాదవ్ అన్నారు. గురువారం వెల్దండల మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతి పరిధిలో ఈద్దమ్మ బండ తండా బిజెపి, బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలూనాయక్ ,నాయకులు మహిపాల్ పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రానికి చెందిన నాయకులు మరియు మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు తెలకపల్లి మండలానికి చెందిన కొంతమంది సింగిల్ విండో డైరెక్టర్లు బుధవారం ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సింగిల్ విండో డైరెక్టర్ వి రాజ మహే ందర్ రెడ్డి తెలిపారు.అదేవిధంగా తెల్కపల్లి మండలం రాంరెడ్డిపల్లి గ్రామ వార్డు సభ్యులు బోడ రాములు, గ్రామస్తులు బోడ బంగారయ్య, చింత కృష్ణయ్య, చీర్ల లక్ష్మయ్య మరియు గ్రామ యువకులు అనిల్, మహేష్, సురేష్, శ్రీకాంత్, భానుప్రకాష్, జయ సూర్య కూచుకుల్ల దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్ రాజు గౌడ్ సుందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి నారాయణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పర్వత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య , మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మామిడాల మధుసూదన్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, నరేందర్ గౌడ్, శివారెడ్డి, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ చంద్రబోస్ రెడ్డి, కొత్త లింగారెడ్డి, కమ్మరి శ్రీనివాసులు, ఎండి నసీంతో పాటు పలువురు టీఆర్ఎస్ నాయకులు పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దండు నరసింహాల ఆధ్వర్యంలో బుధ వారం కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ శశికళ శివశంకర్ , సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య , వార్డ్ మెంబర్లు శ్రీనివాస్ రెడ్డి , నాగ రాజు బ్యాగరి మల్లేష్, బాల్‌నారాయణ,లింగం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
గురువారం | నవంబర్ 09, 2023 | www.navatelangana.com

వనపర్తి లో అభివృద్ధి నినాదమే గెలుస్తుంది



పెబ్బేరు : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి నినాదమే గెలుస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి పెబ్బేరు వనపర్తి వైస్ చైర్మన్‌లు కర్రే స్వామి, వాకిటి శ్రీధర్‌లు అన్నారు. బుధవారం పెబ్బేరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మంత్రి నిరంజన్ రెడ్డి అభివృద్ధిలో నడిపించారని అది ప్రజలు గుర్తించుకుంటారన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా వనపర్తిని అభివృద్ధి చేసిన మంత్రి నిరంజన్ రెడ్డికే ప్రజలు పట్టం కడతారన్నారు. ఎన్నికల తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి నిరంజన్ రెడ్డి శ్రీకారం చుడతారని వారన్నారు. గురువారం టిఆర్ఎస్ పార్టీ తరపున మంత్రి నిరంజన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి నాయకులు గౌని బుచ్చారెడ్డి పెద్దింటి వెంకటేష్ ఎల్లారెడ్డి ఎద్దుల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదినం

- వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్.. వృద్ధులకు అన్నదానం
- మెగారెడ్డిని దీవించాలని కోరిన శ్రీనివాస్ గౌడ్



వనపర్తి : జిల్లా కేంద్రంలోని చేయూత వృద్ధాశ్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వల్లబ్ నగర్ లోని చేయూత వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో 100 సంవత్సరాల పై బడిన కిష్టమ్మ చేత కేక్ కటింగ్ చేయించి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, నియోజకవర్గంలోనూ మెగారెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి ఆశ్రమంలోని వృద్ధులు మనస్ఫూర్తిగా దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ గౌడ్, ఏ.పి. చంద్రపాల్ రెడ్డి, నాగేశ్వర్, ఉమేష్, అస్లాం, ఫజల్, లతీఫ్, తేజ నాయక్, మునీర్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాల నేత ప్రారంభం



ఆత్మకూరు : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పేరొందిన కురు మూర్తి స్వామి జాతర సంద ర్భంగా స్వామివారికి ప్రతి సంవత్సరం మార్కండేయ స్వామి దేవాలయంలో పట్టు వస్త్రాలను తయారు చేసి స్వామివారికి అలంకరణగా అమర చింత పద్మశాలి సంఘం వారు ఇవ్వడం జరుగుతుంది. ఇది పట్టు వస్త్రాల నేత బుధవారం ప్రారంభమైంది. ఇట్టి కార్యక్రమంలో పూజా కార్యక్రమంలో దేవరకొండ లచ్చన్న ,పీసీసీ కల్లుగీత సంగం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ,మాజీ ఎంపిటిసి మహంకాళి విష్ణు ,అమరచిత టౌన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, దేవరకొండ మోహన్ ,శ్రీధర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం..

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని వీర రాఘవపురంలో టిఆర్ఎస్ కార్యకర్త వడ్డే రాములు మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రేచింతల సింగిల్ విండో చైర్మన్ బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి దహన సంస్కారాల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నరేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, కార్య కర్తలు తది తరులు పాల్గొన్నారు.



అభివృద్ధి కోసం అనుక్షణం పనిచేశా : మంత్రి



నవతెలంగాణ- వనపర్తి : ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి కోసం అనుక్షణం పనిచేశాను. వనపర్తి జిల్లాను అభివృద్ధి లో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా శ్రమిస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. అభివృద్ధిలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ల తర్వాతి స్థానంలో వనపర్తిని నిలిపానని, ఒక ప్రణాళిక ప్రకారం అన్ని రంగాల్లో ముందుంచానని, భవిష్యత్ లో వ్యవసాయిక జిల్లాలలో దేశంలోనే అగ్రస్థానంలో ఉంచుతానని అన్నారు. నియోజకవర్గంలో జరిగిన పనులు మీ కళ్ల ముందు ఉన్నాయని, ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నివాస గృహంలో కొత్త సూగూరు సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో 80 మంది గ్రామస్థులు, పెబ్బేరు మండల యూత్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో శాగాపూర్ గ్రామానికి చెందిన 200 మంది కాంగ్రెస్, బిజెపి నాయకులు , పెంచికల్పాడు సర్పంచ్ గోవింద్ నాయుడు ఆధ్వర్యంలో 20 మంది కాంగ్రెస్ నాయకులు మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో వేరు వేరుగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి లో ఆమడ దూరంలో ఉన్న వనపర్తి ని, జిల్లాను చేసి ఉన్నత విద్యాసంస్థలు, లక్ష ఎకరాలకు పైగా సాగునీళ్ల తెచ్చానని తెలిపారు. జరిగిన ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అభివృద్ధి వైపు ప్రజలు ఎల్లప్పుడూ ఉంటారని ప్రగాఢ నమ్మకం విశ్వాసం ఉందని, చేసిన పనులు చూసి భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి కోరారు. కాంగ్రెస్ పాలన ఇంతకు ముందు చూశారని, దేశంలో బీజేపీ పాలన చూస్తున్నారన్నారు. తెలంగాణ అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. పాత కొత్త నాయకులు అందరు కలిసి పని చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రిని కలిసిన నాయకులు



మదనాపురం : కొత్తకోట మండల కేంద్రంలోని శివ గార్డెన్ ఫంక్షన్ హాల్లో బుధవారం తెలంగాణ హోంమంత్రి మహిమూద్ అలీని మదనాపురం మండల జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పార్టీ మనోభావాలు.. దేవరకద్ర నియోజకవర్గ బీ ఆర్ఎస్ ఎంమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి సంక్షేమ తీరుపై వివరించారు. ప్రజా అభిమానం ఆల వెంకటేశ్వర్ రెడ్డిపై మెండుగా ఉందని, అందుకు ముచ్చటగా మూడోసారి అసెంబ్లీకి ఆలను పంపించేందుకు ప్రజలు ఆశీర్వాదాలు వెదజల్లుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్, యూత్ ప్రధాన కార్యదర్శి రవి, నాయకులు తిరుపతయ్య, రామచంద్రయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక

రేవల్లి : గోపాల్ పేట్ మండలానికి చెందిన దాదాపు 30 మంది కుటుంబాలకు చెందిన పలు వురు కాంగ్రెస్ పార్టీని బుధవారం వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మండల సీనియర్ నాయకులు నాగరాజు కరోళ్ల భాస్కర్ ఆధ్వ ర్యంలో కార్యకర్తలు అందరిని మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి కండువాళ్ళు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోళ్ళ వెంకటేష్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి తదితరులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించాలి : జెడ్పీటీసీ



మదనాపురం : బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ కోరారు. మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామానికి చెందిన పిచ్చిగుంట్ల నాగన్న బార్య నాగమ్మకు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు పెబ్బేరు మండలంలోని సరోజిని ఆసుపత్రుల్లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. అనంతరం ఆసుపత్రి ఎండి భరత్ కుమార్ రెడ్డితో చర్చించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వీరి వెంబడి సర్పంచ్ రామ్ నారాయణ, నాయకులు వెంకట్ నారాయణ, మనోజ్ కుమార్, రవి కుమార్, తిరుపతయ్య, రామ చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

- దండోరా నాయకులు

పెబ్బేరు : మండలంలోని మాదిగ, ఉపాకులాల మహా సభ విజయవంతం చేయాలని దండోరా నాయకులు గాడి ముడి మన్నెం పిలుపునిచ్చారు. బుధ వారం పెబ్బేరు పట్టణంలోని మా దిగ, ఉపకులాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా దండోరా నాయకులు మన్నెం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల ఉపకులాల విస్వరూప మహాసభ ఈ నెల 11వ తేదీన హైదరాబాద్ సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరుగుతున్నందున మాదిగలు, మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపి, బాబు ,హమాలీ సంఘం అధ్యక్షులు తిమ్మనగారి రాములు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తిమ్మనగారి మహేష్ , హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వామపక్ష అభ్యర్థులను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు ఎంపీ రమణ



జోగులాంబ గద్వాల : మతోన్మాద బీజేపీని ఓడించి.. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను ప్రజలు గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంపీ రమణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో రేపల్లె దేవదాసు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ ని దాని మిత్ర పక్షాలను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి వామపక్ష పార్టీల అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. ప్రజల మధ్య కుల, మతాల పేరుతో విద్వేషాలు సృష్టించే బీజేపీకి రాష్ట్రంలో ఒక్క సీటు రాకుండా ఉండేందుకు కృషి చేయాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం19 స్థానాలలో స్వతంత్రంగా అభ్యర్థులను ప్రకటించిందని, తాము సొంతగానే ప్రజా క్షేత్రం లోకి వెళుతున్నామని పొత్తుల విషయంలో కాం గ్రెస్ అనుసరించిన నిర్లక్ష్య, బాధ్యతారాహిత్య నాన్చుడు ధో రణి విధానాలతో తాము సొంతంగా పోటీ చేస్తున్నామన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కార్మికులు, రైతులు వివిధ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే కమ్యూనిస్టులను గెలిపించి చట్ట సభలకు పంపాలని కోరారు. తాము పోటీ చేయని చోట బీజేపీని ఓడించే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. జిల్లా లోని ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసి వ్యక్తిగత విమర్శలతో విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారు అని దశాబ్దాలుగా ఆర్డీఎస్ గట్టు ఎత్తి పోతలు, సీడ్ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే నాయకు లకు ప్రజల ప్రగతి సమగ్ర అభివృద్ధి లౌకిక విధానాలను కలిగి ఉన్న వారికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి , జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు , పరం జ్యోతి , మద్దిలేటి , నర్మదా, వీవీ నర్సింహాచ, ఈదన్నా , ఉప్పేర్ నర్సింహా పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి.. బీఆర్ఎస్‌లో చేరిక



ధరూర్ / మల్దకల్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ,వాల్మీకి బోయ సంఘం నాయకులు జల్ల చిన్నప్ప ,జేయ్యప్ప ,మహదేవ్ కొండన్న బోయ ఆంజనేయులు జయన్న నాగరాజు రామాంజి గోవిందు నరేష్‌లతో పాటు దాదాపు 20 మంది పైగా బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే మల్దకల్ మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ, నాయకులు జగదీశ్వర్ రెడ్డి గోపాల్ రెడ్డి రాజారెడ్డి రామకృష్ణారెడ్డి జయన్న రామకృష్ణ ఆనందు జయరాములు, దాస్‌లతో పాటు మరికొందరూ చేరారు. వీరికీ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ మరియమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జె. శ్రీనివాస్ రెడ్డి ,రామన్న ఆధ్వర్యంలో 50మంది అనుచరులతో కలిసి బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, వేణు గోపాల్ రావు, హనుమంతురావు , కుర్వ శ్రీనివాసులు, జంగం రాజు, నర్సింహులు, సవారన్న, రాజు, , దాసు, నాగరాజు, ఈశ్వర్, డేవిడ్, ఆదమ్,ఎంపీపీ రాజారెడ్డి, ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, పటేల్ ప్రభాకర్ రెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి, తూం కృష్ణ రెడ్డి రాధాకృష్ణ రెడ్డి,రత్నం,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేటటౌన్ : నవంబర్ 30న జరగనున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం రాజకీయ పార్టీ నాయకులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. శాసనసభ ఎన్నికలు 2023 లో ఎన్నికల ప్రాముఖ్యతపై వివరిస్తూ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఎన్నికల వ్యయ రేటు చార్ట్ నవీకరించబడినదని తెలిపారు. రేట్ల చార్ట్ ప్రకారం సిద్ధం చేసిన ఎన్నికల వ్యయాన్ని తనిఖీ చేయాలన్నారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన ప్రతినిధి లేదా ఏజెంట్ ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో కూర్చుని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడానికి ప్రక్రియను పర్యవేక్షించడానికి అనుమతించబడతారని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ జాబితాను రిటర్నింగ్ అధికారులకు అందించాలని సూచించారు. నామినేషన్ సమయం ఉదయం 11గం. నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు నామి నేషన్ ప్రక్రియను సకాలంలో నిర్వహించాలని అభ్య ర్థించారు. నామినేషన్ల కోసం నిర్ణీత కాలపరిమితిని నిర్దేశి ంచడం ద్వారా, ఎన్నికల అధికారులు కార్యక్రమాన్ని నిర్వహి ంచడం, ఎన్నికల ప్రక్రియలో జాప్యాన్ని నివారి ంచడం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.ఇటీవల ఒక అభ్యర్థి నామి నేషన్ దాఖలు చేస్తున్నప్పుడు అతనితో పాటు 4 కం టే ఎక్కువ మంది సభ్యులు రావడం ఈసీఐ సూచనలను ఉల్లంఘించినట్లు గమనించబడిందని, వ్యయ లెక్కింపు పారదర్శకత కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు వ్యయ బృందంతో మాట్లాడవచ్చని తెలిపారు. వాహన కాన్వాసింగ్‌లో ఎన్నికల పాటలు ప్లే అవుతున్నాయని, కాన్వాసింగ్ కోసం ప్లే చేసే పాట కోసం రాజకీయ పార్టీలు మాన్యువల్‌గా అనుమతి తీసుకోవాలన్నారు. ఎం సీసీ కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన ఏవైనా ఫిర్యాదులను సి విజిల్ యాప్‌లో నివేదించవచ్చని, స్వీకరించిన ఫిర్యాదుపై తక్షణ చర్య తీసుకోనున్నట్లు వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏదైనా ఉంటే వోల్రబుల్ వారి జాబితా (వ్యక్తి, స్థలం లేదా పోలింగ్ స్టేషన్‌పై) ఇవ్వాలని అభ్యర్థించారు.నారాయణపేట పోలీసు సూపరింటెండెంట్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం కోసం వాహనాలు, సభలు, ర్యాలీలు, వాహనాలు, లౌడ్‌స్పీకర్ల అనుమతులన్నీ ఆన్‌లైన్‌లోనే జారీ చేస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు 24 గంటలలోపుపై అనుమతుల కోసం దరఖాస్తును దాఖలు చేయాలని , ఎంత మందిని సమీకరించారు.. ఇంటింటికీ ప్రచారం చేయడం వంటి పూర్తి వివరాలను గ్రామాల వారీగా తెలియజేయాలని అభ్యర్థించారు. శాంతియుతంగా, వ్యవస్థీకృత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడానికి, రాజకీయ పార్టీ కార్యకలాపాల కారణంగా తలెత్తే ఏవైనా సంభావ్య ఘర్షణలు లేదా అంతరాయాలను నివారించడం , పోలీసు రక్షణ, ప్రణాళికను రూపొందించడం , సమీకరించడం వంటివి చేయవచ్చని పేర్కొన్నారు. ఒక మండలానికి లౌడ్‌స్పీకర్‌తో పాటు వాహన అనుమతి తీసుకుంటారని,మరొక మండలంలో కాన్వాసింగ్ చేస్తార, అది కోడ్ ఉల్లంఘన అని తేలితే ఎఫ్ఐఆర్ బుక్ చేయనున్నట్లు తెలిపారు. వాహన సవరణకు రిటర్నింగ్ అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎస్. పీ.యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ,అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐదేళ్ల అభివృద్ధి నచ్చితే ఆదరించండి

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి : వనపర్తి నియోజకవర్గంలో ఐదేళ్ల అభివృద్ధి నచ్చితే తనను ఆదరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో క్రిస్టియన్ సోదరుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అతిథిగా పాల్గొని ప్రసంగించారు.రాష్ట్రం సుభి క్షంగా ఉందని, ప్రతి ఇంటికి పింఛన్ , సంక్షేమ పథకాలు , వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. "మా పాలన మాకు కావాలి మేము అభివృద్ధి చేసుకుంటాం" అని ఉమ్మడి రాష్ట్రంలో పాలకులను వ్యతిరే కించామన్నారు. తెలంగాణ ప్రజలందరూ మా కుటుం బ సభ్యులేనని చెప్పారు. అవకాశం ఉన్న చోట అందరికి రాజకీయ అవకాశాలు కల్పిస్తు న్నామన్నారు. మాట ఇస్తే అందుకు కట్టుబడి ఉంటానని, ప్రాణం పోయినా మాట తప్పనని నిరంజన్ రెడ్డి చెప్పారు. అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్తు లో మరింత అభివృద్ధి చేసే దిశలో మీరంతా భాగ్యస్వా ములు కావాలని మంత్రి కోరారు. అన్ని మతాల అభివృద్ధి కోరుకునేవాడే నిజమైన నాయకుడన్నారు. క్రైస్తవ సోదరుల కోరిక మేరకు సమాధుల స్థలం ఇవ్వడం జరిగిందన్నారు. అవకాశం ఉన్న ప్రతి పనిని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెవరండ్ పాస్టర్ ఐసక్, రెవ,, కే, టి,బెంజమేన్, ఆర్, ప్రభాకర్, ఆర్, శాస్త్రి, ఎన్, చెంద్రశేఖర్, జై, వి, ఆర్, నాగభూషణం, పౌలు, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్ , పార్టీ ప్రధాన కార్యదర్శులు, గంధం, పరంజ్యోతి, గంధంవిజయ్ కుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం : మర్రి జనార్దన్ రెడ్డి



తిమ్మాజిపేట : బీఆర్ఎస్ పథకాలు దేశానికి ఆదర్శం అని, తెలంగాణలో బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు బుధవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రైతు బంధు ,రైతు బీమా ,ఆసరా పింఛన్లు , మిషన్ భగీరథ, తాగునీరు , సాగునీరు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కేసీఆర్ కిట్ , విద్యుత్తు లాంటి కార్యక్రమాలను ప్రతి ఇంటి ఇంటికీ తిరుగుతూ వివరించి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పై ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉందని, మేము స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి వారితో కలిసి మాట్లాడుతుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో ఏదో ఒక పథకంలో లబ్ధి పొంది ఉన్నామని వారి రుణం తీర్చుకుంటామని తెలియజేస్తూ చాలా సానుకూలంగా స్పందిస్తు న్నారని అన్నారు. దానం చిన్న చెన్నయ్య గృహంలో జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ ,ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు వెంకటస్వామి ,ఎంపీటీసీ లీలావతి ,జిల్లా మార్కెట్ డైరెక్టర్లు హుసేని ,కొత్త వెంకటేష్, కవిత , నర్సిరెడ్డి , వెంకట్ రెడ్డి , బాలస్వామి , జైపాల్ రెడ్డి, స్వామి, ప్రశాంత్ ,రాజు ,జగన్ ,రమాకాంత్ పాల్గొన్నారు.



జిల్లాలో 18 నామినేషన్ల దాఖలు

- జిల్లా ఎన్నికల అధికారి పీ. ఉదయ్‌కుమార్

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లాలో 6వ రోజున మొత్తం 18 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి పీ. ఉదయ్ కుమార్ తెలిపారు. ఎన్నికల నామినేషన్ 6వ రోజున ఆయా నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు సమర్పించారని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా కొల్లాపూర్ నుంచి 4 అచ్చంపేట నుంచి 5 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి జాడి స్వామీ తండ్రి జాడి బక్కయ్య, బీఆర్ఎస్ నుంచి మర్రి జనార్ధన్ రెడ్డి (2) సెట్ల నామినేషన్లు వేయగా ఆయన సతీమణి మర్రి జమున బీ. ఆర్.ఎస్. తరపున ఒక సెట్ నామినేషన్ వేశారు. భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యత కేంద్రం మార్కిస్ట్ లెనినిస్ట్ పార్టీ నుంచి కడుకుంట్ల జానకి రాంరెడ్డి, ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నుంచి కూచకుళ్ల రాజేష్ రెడ్డి తరుపున కూచకుళ్ల దామోదర్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ వేశారు. భారత సంయుక్త రాష్ట్రాల కమ్యునిస్ట్ పార్టీ నుంచి మిద్దె రాములు, స్వతంత్ర అభ్యర్తులుగా మూడవత్ బాలరాజు, చీమర్ల రాజేశ్వర్ రెడ్డి, నరిగే నరేందర్ లు నామినేషన్ వేశారు. అచ్చంపేట నుంచి దేవాని సత్యనారాయణ అలియాస్ దెవాని సతీష్ మాదిగ బీ.జే.పీ నుంచి నామినేషన్ వేశారు. ఎం. నాగార్జున్ బహుజన సమాజ్ వాది పార్టీ తరపున రెండు సెట్ల నామినేషన్ వేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున చిక్కుడు వంశీ కృష్ణ, భారాస నుంచి గువ్వల బాలరాజు రెండు సెట్ల నామినేషన్లు వేశారు. ధర్మ సమాజ్ పార్టీ తరపున చింత సాయిబాబు నామినేషన్ వేసినట్లు తెలిపారు. కొల్లాపూర్ నుంచి 5 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అందులో ఆదిసంధ్య రాణీ ధర్మ సమాజ్ పార్టీ, గగనం శేఖరయ్యా బీ.ఎస్.పీ , స్వతంత్ర అభ్యర్తులుగా కర్నే శిరీష, కాటగౌని తిరుపతమ్మ నామినేషన్లు వేసినట్లు తెలిపారు.

